*పత్రికా ప్రకటన - 1*

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

*తేదిః 11.08.2014*

*నిజామాబాద్ జిల్లాలో ఎర్రజొన్న పండించిన రైతులకు ముట్టవలసిన బకాయిల కింద ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఈ రోజున 9 కోట్ల 50 లక్షల రూపాయలను విడుదల చేశారు. ఎర్రజొన్నలు పండించిన రైతులు తమ దిగుబడులను ఎగువ రాష్ట్రాలకు అమ్మినా అక్కడి నుండి డబ్బులు చేతికి అందలేదు. మధ్య దళారీలు, బ్రోకర్ సంస్థలు కాజేశాయి. వేలాది మంది రైతులు దీనివల్ల ఆర్థికంగా నష్టపోయారు. గత ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేయాలని రైతులు ఎన్నోసార్లు ఆందోళన చేశారు. అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆర్మూర్ తదితర ప్రాంతాల్లో రోజుల తరబడి నిరహార దీక్షలు కూడా చేశారు. న్యాయమడిగిన రైతులను అప్పటి ప్రభుత్వం కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేసింది తప్ప వారికి రావాలసిన డబ్బులు ఇప్పించలేదు. ఒకానొక సందర్భంలో పోలీసు కాల్పులు కూడా జరిగాయి. టిఆర్ఎస్ కూడా అప్పట్లో ఆ ఉద్యమానికి మద్దతు పలికింది.*

*ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అప్పట్లో స్వయంగా ఉద్యమం తరపున పాల్గొని ఆర్మూర్‌లోరైతుల పక్షాన ధర్నా కూడా చేశారు. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నాటి ముఖ్యమంత్రికి లేఖ కూడా రాశారు. అయినా ప్రభుత్వం స్పందించలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎర్రజొన్న రైతులకు ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని ఎన్నికల సభలలో కేసిఆర్ ప్రజలకు హామి ఇచ్చారు. ఇచ్చిన హామికి కట్టుబడి ముఖ్యమంత్రి ఈ రోజు ఎర్రజొన్నలు పండించిన రైతులకు 9 కోట్ల 50 లక్షల రూపాయలు విడుదల చేశారు.*

---

**సిపిఆర్ఒ టు సిఎం.**